# జ్యోతిష్కుడు

రచన !
శ్రీ పి. ఎం. సాంబమూర్తి, బి.ఏ.

ఎప్పటివలెనే జ్యోతిష్కుడు తన సంచినుండి సాధన సామగ్రిని అపరాహ్ణవేళ దీసి ఒకచదరపై పరిచాడు. పన్నెండు గవ్వలు. ఎఱ్ఱని చతురస్రాకారపు గుడ్డ. సాముద్రికలున్న కొన్ని బొమ్మలు, అట్టలు చిరిగిన ఒక జ్యోతిష గ్రంథము. సాముద్రిక లక్షణములను గూర్చి చేతితో గీయబడిన అనేక చిత్రపటములు. విభూతిపండు మోచేతి ఎముక కపాలము మొదలైనవన్నీ ఆ చదరపై ఆయా స్థలాలలో అమర్చబడి యున్నాయి. నొసటను భుజాలను విభూతి ధరించి వచ్చి పోయే వాళ్ళ భవిష్యత్తునుగూర్చి ఆలోచిస్తున్నట్లు నిరీక్షిస్తున్నాడు. ఎవరు వచ్చి తన్ను జ్యోతిష మడుగుతారా అనాలోచిస్తూ. తన ముఖాన్ని కొంతవరకు కప్పగా మిగిలిన భాగాన్ని బాగా బలిసినగెడ్డం కప్పిఉంచింది. అయినా తీక్షణమైన అతని చూపులు ఆదీనుగా చూచిన వాళ్లనైనా ఆహ్వానించి నట్లుండేవి. దానికితోడతని తలపాగా, రండి కూర్చొండన్నట్లాహ్వానించేది. ఈ విధంగా అతని వేషం సామాన్యంగా ఆ దారిని పోయేవారి నందర్నీ ఆకర్షించేది. ప్రజలు గుంపులు గుంపులుగా అతనిచుట్టూ మూగేవారు. ఒక్కొక్కప్పుడు కొందరచ్చట కొంత సేపాగకుండా పోలేక పోయేవారు.

సామ్యుడు పోయేదారిలో జేమూతగాయున్న మఱ్ఱి చెట్టు నీడను కూర్చున్నాడు. అది చాల ప్రాముఖ్యంగల రహదారి. ఉదయం మొదలు చీకటి పడేంతవరకు ఆ రోడ్డున ప్రజలొస్తూపోతూనే ఉంటారు ఎడతెరిపి లేకుండా. ఆ రోడ్డుపొడవునా అనేక రకాల వృత్తుల వారు తమతమ దుకాణాలు తెరిచి కూర్చుంటారు. కొందరు వనమూలికలు, కొందరు రకరకాల భస్మాలు, మరి కొందరు తేలు పాముకాట్లకు మందులు, అద్దాలూ దువ్వెనలూ కొందరు, కొందరు తాము వొంగిలించి తెచ్చిన పాతపాత్రల వర్తకం చేస్తుంటారు.

వీరికితోడు జ్యోతిష్కుడికి కుడిచేతి ప్రక్కనే గోడీ లొకరోజు, జంతిక లొకరోజు, పకోడీలు మరొక రోజు, పిడతకింద పప్పు మరోదినం రోజోకరకం తాజా సరుకు అమ్ముతుంటాడు. ఇతడూ పట్టణంలోని పిల్లలం దర్నీ ఆకర్షిస్తుంటాడు. వీరితో కొందరు జ్యోతిష్కుణ్ణి కూడా చూడకుండాపోరు. రాత్రుల్లో మ్యూనిసిపల్ లైట్ల వెలుతురులో వీరు కూర్చుంటారు. జ్యోతిష్కునికి కొంతభాగం వెలుతురు కొంతభాగం ఆ మఱ్ఱికొమ్మల వలన చీకటి ఉంటుంది. జ్యోతిష్కుడిన్ని విషయాల మీద నాధారపడి తన వృత్తిని సాగిస్తుంటారు. అతని జీవితంలో ఏకోశాన్నిగూడా అతడు జ్యోతిష్కుడ యేందుకు తావులేదు, మరుక్షణం తన భవిష్యత్తెలా ఉంటుందో తనకే తెలియనపుడు యితరుల భవిష్యత్తులను గూర్చి యెలా చెప్పగలరు? ఎదుటి వారడిగే ప్రశ్నలకు సమాధానాలతనికి తెలుసును. కాని జ్యోతిషం అంటే యేమిటోమాత్రం తెలియదు. అయినా అందరాశ్చర్య పడేటట్లు అడిగినవాళ్లకి సంతృప్తికరమైన సమాధానాలే చెప్పేవాడు. ఎన్నో గ్రంథాలు చదివినట్లు, జ్యోతిషంలో మహాపండితుడిలా మాట్లాడేవాడు. ఆ రకంగా సాయంత్రంవరకు ప్రశ్న భాగంవలన సంపాదించినది యింటికి తీసుక పోయేవాడు.

అతడు తన గ్రామాన్ని అనాలోచితంగా విడిచి పెట్టాడు. అతడు తన స్వగ్రామంలో ఉండిఉండే తన తాత తండ్రుల వలె వ్యవసాయం చేస్తూ పెళ్ళిచేసికొని, ఒక యిల్లనిపించుకొని ఉండును. కాని అలాజరగలేదు. అతడింటిదగ్గర యెవరికీ చెప్పకుండా బయలుదేరాడు. సుమారు రెండువందల మైళ్ళదూరం పోయాడు. పల్లెలో నివసించే వాడింతదూరం పోవడం అంటే ఓ గొప్ప విశేషమే.

పట్నంరాగానే డబ్బు, పెళ్ళి, సంసారం మొదలైన చిక్కు లెదురొక్కన్నాయి. కాని బాధలు పడుతూనే అనుభవంలో కొన్ని విషయాలు నేర్చుకున్నాడు. జ్యోతిషవృత్తిలో కొంతప్రవేశం సాధించాడు. ప్రశ్నకు కానీ అడిగేవాడు. ఆషామాషీగా వృత్తిలో కొంత అనుభవం, నేర్పు సాధించాడు. ఇతరులు తన్ను ప్రశ్నించిన తరువాత అర్థమం పదినిమిషాలైనా మౌనంవహించే

వాడు. అడిగినదానిగురించి యీ లోగా ఊహించి పది పన్నెండు సమాధానాలో సలహాలో ఆలోచించేవాడు.

చేయిచూచి మొదట అనేవాడు. 'నీవుకష్టపడినదానికి సరైన ఫలితాన్ని పొందడంలేదు. చిన్నప్పుడు నీకో గండ్రి గడిచింది. మీ దాయాదులుకి నీమీద పగసాధించుకోవాలనుంది. కష్టజీవివి.' చాలమంది యీ సమాధానాలకి సంతృప్తి ప్రకటించేవారు. ఒక్కొక్కప్పుడు జ్యోతిష్కుడిలా అనేవాడు. 'మీ యింటిలో ఒక ఆడమనిషి నిన్ను సరిగా చూడలేదు. మీ దూరబ్బందులైనా రావచ్చును.' మరి ఒక్కొక్కప్పుడిలా అనేవాడు. నీ దశ బాగులేక నీ ప్రయత్నాలు ఫలించలేదు. నీకిపుడు శనిమహాదశ యున్నది, దాన్ని తొలగించక పోతే యింకా నీకు చిక్కులు వస్తూనే ఉంటాయి.' దాంతో భయపడి 'యేంచెయ్యాల బాబూ' అనేవారు.

రోడ్డుమీదున్న ఒక్కొక్క దుకాణదారుడూ తమ తమ యిండ్లకు పోతున్నారు. జ్యోతిష్కుడు తన సామగ్రిని సంచిలో జాగ్రత్త పరచాలనుకుంటున్నాడు. అతని మీద కొంత క్రీనీడఉంది. జ్యోతిష్కుడుచూచి గ్రహించాడు. ఎవరో ఖాతాదారు వచ్చినట్లుందని ఊహించి, ప్రశ్నించాడు. 'ఏంటరా చూస్తున్నావు? కూర్చో ఏం చెప్పమంటావో అడుగు చెప్తాను.' మాటాడకుండా వచ్చినవాడు ముందుకు చేయిచాచి' చెప్పు!...నీవు జ్యోతిష్కుడివేనా?' జ్యోతిష్కుడివేనా?' జ్యోతిష్కుడు ఆ చెయ్యిపట్టుకొని 'నీదశ...'

'ఆ...ఆగు' రెండవ వాడన్నాడు. 'పనికొచ్చే దేదో చెప్పు, ఊకదంపుడు కబుర్లెందుకు?'

ప్రశ్నకకానీ తీసికొంటున్నాను. అంతకంటే యేం చెప్పమంటావు?'

దీనితో రెండోవాడు తన చేయి తిరిగి లాక్కొని తన జేబునుండి ఒక అణాతీసి 'నేను కొన్ని ప్రశ్నలడుగుతాను. వాటికి నీవుసరైన సమాధానాలు చెప్పలేకపోతే వడ్డీతో నా అణా తిరిగివ్వాలి.'

'నేను చెప్పినవన్నీ రైటైతే ఐదు రూపాయిలిస్తావా?'

'ఊ......హు!'

'ఐతే రూపాయిస్తావా?' 'సరే బాగుంది!' తప్పితే రెడ యివ్వాలి,'

చివరికి యీ షరతుకి యిద్దరూ ఆమోదించారు. జ్యోతిష్కుడు పైకిచూచి దైవప్రార్థనచేశాడు. మనుష్యులో రెండోవాడు చుట్టకాల్చుకునేందుకు అగ్గిపుల్ల వెలిగించాడు. అగ్గిపుల్ల వెలుతురులో జ్యోతిష్కుడాతని ముఖవి పోల్చిచూచాడు.

రోడ్డుమీదనుంచి కార్లూ,జట్కాలూ,పోతున్నాయి. చుట్ట కాలుస్తూ ఎదురుగా కూర్చున్నాడు చెప్పమని రెండోవాడు. జ్యోతిష్కుని కేం తోచలేదు.

'తీసికో నీ అణా. యిలా ఛాలంజీచేసి అడిగితే ఎలాగ? ఈవేళ నాకు చాలా ఆలస్యమైపోయింది, పోవాలి.' తనసంచీ సర్దుకుంటున్నాడు పోవాలని.

రెండోవాడు జ్యోతిష్కుడి చెయ్యి పట్టుకొని 'నీ విక్కడనుండి పోలేవు. పోయేవాణ్ణి లాక్కొచ్చి కూర్చోబెట్టావు.' జ్యోతిష్కుడు తడబడ్డాడు. 'ఈవేళ, విడిచిపెట్టు రేపు చెప్తాను' అన్నాడు.

రెండోవాడు చేయి ముందుకు చాచి 'పట్టు దలొస్తే పట్టుదలే. చెప్పు నాగురించేదో చెప్పు.'

జ్యోతిష్కుడు గొంతు తడబడుచుండగా సర్దుకొని 'ఒక ఆడమనిషి'...

'ఆ...గు!' అన్నాడు రెండోవాడు.' నేనది వినను! నేనిలా వెదకడంలో విజయం పొందగలనా? దీనికి సమాధానం చెప్పి మరీ వెళ్లు, లేకపోతే నీదగ్గరున్న డబ్బంతా యిచ్చేవరకు నిన్ను పోనివ్వను.'

జ్యోతిష్కు డేదో గొణుగుకొని 'మంచిది నేను చెప్తాను. నేను చెప్పింది రైటైతే రెండు రూపాయిలివ్వాలి. లేదంటే నోరు మెదపకు. నీకేం తోస్తే అది చెయ్యి.'

కొంతసేపాలోచించి అన్నాడు జ్యోతిష్కుడుకి 'నీమీద హత్యాప్రయత్నం జరిగింది. అదృష్టంవలన తప్పిపోయింది. నేను చెప్పింది నిజమేనా?'

'రై...ట్రై...టే చెప్పు... చెప్పు...'

'ఒక...కత్తి...నీ గొంతుకు ప్రక్కనుంచే తప్పిపోయింది.' అన్నాడు జ్యోతిష్కుడు.

'భళే మంచి జ్యోతిష్కుడివయ్యా! ఇదిగో నాగుండె మీద మచ్చచూడు. నీవుచెప్పింది రైటే.' ఆ...యింకా యేమయింది?

'గుండెమీద గాయం పడగానే, నిన్ను ఆ ప్రక్కనే పొలంలో నున్న నూతిలో తోశాడు చచ్చిపోతావని.'

'ఔను...నిజమే...ఆ సమయానికి ఆ దారిన ఎవరూ రాకపోతే చచ్చిపోయే వాణ్ణే. అదృష్టవశాత్తు ఎవరో వచ్చి నన్ను తోశారు' అన్నాడు రెండోవాడు ఉత్సాహం ప్రకటిస్తూ.

'మరెప్పుడు వాడిమీద పగ సాధించుకోగలను?' అనడిగేడు.

'స్వర్గంలో' అన్నాడు జ్యోతిష్కుడు. 'అతడు నాలుగు నెలల క్రిందట చాల దూరపు పట్టణంలో చచ్చిపోయాడు. నీవతని నింక చూడలేవు' రెండోవాడు చకితుడయాడు.

జ్యోతిష్కుడింకా చెబుతూనే ఉన్నాడు.

'అప్పలస్వామీ!...పిలిచాడు జ్యోతిష్కుడు. నీవ నా పేరు తెలుసునా?' రెండోవాడు తన చేతిని దగ్గరవ తీసికొని అడిగాడు.

'అన్ని విషయాలూ తెలుసును? అప్పలస్వామీ నేను చెప్పింది జాగ్రత్తగా విను. నీ గ్రామం తన ఊరికి దక్షిణంగా రెండు వందల మైళ్ళలో ఉంది, ఊరిపేరు రామతీర్థాలు. వెంటనే విజయనగరం బస్సు ఎక్కి వెళ్లి పో. నీవు యిల్లు విడిచి యిలా తిరిగితే తొందర్లోనే నీవ మరొక గండం ఉంది.'

విభూతి పండు తీసి యిచ్చాడు.

'నీ నొసట రాసుకో. వెంటనే యింటికి బయలుదేరు. ఉత్తర దిక్కుగా యెప్పుడూ ప్రయాణం చేయవ. నూరేళ్ళాయుసుంటాది పో' అన్నాడు జ్యోతిష్కుడు.

'నేనింక యిల్లు విడిచి యెందుకొస్తాను' అన్నాడు 'నేను వాడికోసం వెతికి కనబడితే కత్తితో పొడిచి చంపేద్దాం అని తిరుగుతున్నాను. తప్పిపోయాడు వెధవ. ఎలాగైతేనేం? చచ్చిపోయాడట గదూ? వెధవ.

'అవును...' జ్యోతిష్కుడన్నాడు. వాడు వారిక్రింద పడి చచ్చాడు.'

'ఆఁ...? అన్నాడు రెండోవాడు ఆశ్చర్యం ప్రకటిస్తూ,

జ్యోతిష్కుడు తన సామాన్లు సర్దుకున్నాడు. జేబులోంచి చేతికి దొరికినన్ని డబ్బులు తీసి యిచ్చాడు రెండోవాడు. ఎవరి దారిని వారు పోయారు.

జ్యోతిష్కుడు యిల్లు చేరేసరికి పదకొండు గంటలయింది. అతని భార్య ఎదురు చూస్తూ ద్వారందగ్గరే నిలబడి వుంది. రాగానే ప్రశ్నించింది, యింతాలస్యం యెందుకయిందని. చిన్న సంచితో డబ్బులు యిచ్చి లెక్కపెట్టు, ఈ డబ్బంతా ఒక్కడే యిచ్చాడన్నాడు జ్యోతిష్కుడు.

'రూపాయి చేడా పరక' లెక్కపెడుతూ అన్నది ఆమె చాల సంతోషంతో.

'అమ్మాయి యేమయినా చెయ్యమని తినేస్తుంది. సెనక్కాయలు బెల్లంకొని సెలవగ ఉంటలు తయారు చేస్తాను' అన్నదామె.

'ఆ వెధవ నన్ను దగా చేశాడు. రెండు రూపాయలిస్తానన్నాడు' అన్నాడు లచ్చన్న.

అతని భార్య అతని ముఖం వేపు చూసి 'ఏం లచ్చువయ్యమావా? అలాగున్నారేం?' అనడిగింది.

భోజనం అయిన తరువాత మంచంమీద కూర్చొని చెప్పాడు లచ్చన్న. ఈ వేళ మంచి విచిత్రమే జరిగింది. నేను చిన్నప్పుడు మా ఊళ్ళో ఒకణ్ణి చంపేశాననుకున్నాను. అందుకే నేను మా ఊరినుండి ఊరువచ్చేశాను. తరువాత కొంతకాలానికి నిన్ను పెళ్లాడాను. ఆ యప్పలస్వామి యింకా బ్రతికే వున్నాడు. వాడు ఏనాడో చచ్చాడనుకున్నాను.'

'ఐతే మీరు చిన్నతనంలో అప్పలస్వామి అనేవాణ్ణి మీ ఊళ్ళో చంపబోయారన్న మాట? అన్నదామె.

అన్నీ మాదే మరి, నా చిన్న తనంలో కొంటెగా నున్నపుడు ఒకనాడు అప్పలస్వామి నేనూ త్రాగి దెబ్బలాడుకున్నాం, ఇంకయ్యన్నీ తల్చుకోడం యెందుకు? నిద్రొచ్చే వేళయింది. పడుకుందాం' అన్నాడు జ్యోతిష్కుడు కనికిఫాట్లు పడుతూ మంచంమీద సాగిలబడినాడు.

★